అప్పుడు ఇలాంటి అవస్థలకు సిద్ధంగా ఉండవలసిందే!" అంది తేలికగా.

"పిల్లల్ని కన్నవారు కాబట్టి మీరు అలా చేసు కున్నారు. ఇంకోళ్ళయితే ఎంత గొడవ చేసుకో!" అంది ఆ పిల్లతల్లి ఆమెగురించి తేలిక మనోరమ నవ్వేసి వూరు కుంది.

"ఎందరమ్మా మీకు పిల్లలూ? అని మళ్ళీ ఆవిడే అడి గింది, మనోరమ యేం జవాబు చెప్పి ఉంటుందో మీరు ఊహించగలరా రావుగారూ?"

భాస్కరమూర్తి ప్రశ్నకు వెంకటేశ్వర్రావు కళ్ళు చిట్లించి జవాబు చెప్పేడు.

"దీనికి పెద్ద వూహించలేనిదంటూ ఏముంది! జవా బుగా మళ్ళీ నవ్వేసి వుంటుంది."

"అదేంకాదు. మనోరమ చెప్పిందీ - ప్రస్తుతం నాకు రెండొందల యాభై మంది పిల్లలు అని!"

"అంటే?"

"ఆ మాత్రం పోల్చుకోలేరా? మనకాలేజీ స్టూడెంట్సు మొత్తం అంతేకదా" భాస్కరమూర్తి మనోరమ గురించి యింకా చెప్పబోతుండగా వెంకటేశ్వర్రావే వినలేక అక్క ణ్ణుంచి యేదో వంకపెట్టుకుని బయటకు వెళ్ళిపోయాడు. అత నిలో పుట్టిన అగ్నిహోత్రం మరింత ప్రజ్వలించింది. మోహన రావుతో మాటాడినపుడు మాత్రం అంత బాధపడలేదు. కార

కాళ్ళూ పడిపోయాయి. కళ్ళుకూడా సరిగా కనపడవు. నిత్యం ఎవరో మనిషి ఆసరా కావాలిట. ఏం చెయ్యమంటారు చెప్పండి, ఆవిడకి ఏది ముఖ్యం!"

"అ స్వమానూ నవ్వేదానికీ, తేలికయిన విలువగల దానికీ ముఖ్యమూ, అముఖ్యమూ అంటూ ఏముంటాయి, అంతా నాటకం!" అనుకున్నాడు రావు. దానికి వచ్చింది ఒకటే ఒకటి_మోసం, మాయ లేకపోతే యింతమందని ఒక్కసారి సమ్మోహితుల్ని చెయ్యగలదా? వెంకటేశ్వర్రావు విద్యార్థులందర్నీ ఒక్కసారి తేరిపార చూశాడు. ఆ వెనక బెంచీ వాళ్ళు తన గురించి చెప్పుకుని నవ్వినట్లయింది, మనోరమ ప్రవ రన మంచిది గాదని తాను చూచాయగా ఆ మధ్య అన బోతే కొట్టినంత పనిచేసిన రౌడీ వెధవలు వాళ్ళే కదూ! పట్నాని: వెళ్ళి స్టేషనుదాకా ఆ దంపతుల్ని దిగబెట్టివచ్చిన దౌర్భాగ్యులేకదూ ఈ ముందు బెంచీవాళ్ళూ!

లాభంలేదు, మనోరమ కలుషితం చేసి పారేసిన ఆ సంస్థల్లో తన కిక స్థానం లేదు! ఈ కరువు, కాటకాలు ఎందు చేత ఏర్పడుతున్నాయో దీన్ని ఎందుకు కలికాల మంటారో రావుకి ఒక్కసారిగా అర్థమయింది. లెక్చరుక్లాసులోంచి ప్రిన్సి పాలు రూంలోకి ఒక అంగలో వెళ్ళి రిజిగ్నేషను దాఖలు చేశాడు; ఏవో లేనిపోని [illegible]లుజతచేసి, ప్రిన్సిపాలుఅన్నాడు.

"లాభంలేదు...మిమ్మల్నిలా మధ్యలో రిలీవ్ చెయ్య లేము!"

"మనోరమగార్ని ఎలా రిలీవ్ చేశారు?"

